



శనివారం ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 34.0°C | కనిష్ఠం : 23.5°C



రంజాన్ వేళలు
ఇఫ్తార్ : ఆదివారం సా : 6.32 గం..
సహర్ : సోమవారం ఉ : 5.00 గం..



'లోక్‌సభ'కు

మోగిన పార్లమెంట్ ఎన్నికల నగారా

- షెడ్యూల్ ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం
- ఉమ్మడి జిల్లాలో వరంగల్, మహబూబాబాద్ స్థానాలు
- గెలుపే ధ్యేయంగా ప్రచార పర్వంలోకి ప్రధాన పార్టీలు

(వరంగల్ - ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

పార్లమెంట్ ఎన్నికలకు ఎన్నికల నగారా మోగింది. ఈ మేరకు శనివారం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించడంతో రాజకీయపార్టీలు లోక్‌సభ సమరానికి సై అంటున్నాయి. దేశవ్యాప్తంగా ఏడు దశల్లో ఎన్నికలు జరగనుండగా.. నాలుగో దశలో మే 13న రాష్ట్రంలోని అన్నిపార్లమెంట్ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్ ఎంపీ స్థానాలకు కూడా ఎన్నికలు నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టింది. ఇప్పటికే ఓటరు జాబితాలను సిద్ధం చేయగా.. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులకు, అభ్యర్థుల సమగ్ర వివరాల కోసం ఎన్నికల సంఘం ప్రత్యేక యాప్‌లను కూడా విడుదల చేసింది. మరోవైపు షెడ్యూల్ ప్రకటనతోనే శనివారం నుంచి అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేసే దిశగా అధికారులు దృష్టి సారిస్తున్నారు. ఇక పార్లమెంట్ ఎన్నికలపై గంపెడాశలు పెట్టుకున్న ప్రధాన పార్టీలు, అభ్యర్థులు ప్రజాక్షేత్రంలోకి వెళ్లేందుకు వ్యూహరచన చేసుకుంటున్నారు. శనివారం నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ప్రభుత్వ పథకాల అమలుకు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు బ్రేక్ పడింది. కోడ్ ముగిసే వరకు అధికారిక కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ఉండదు.

విస్తృత ఏర్పాట్లలో అధికార యంత్రాంగం

ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక కీలకమైన ప్రాంతాలు, జిల్లాల సరిహద్దుల్లో పోలీసులు తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్లితే, దానికి సంబంధించిన ఆధారాలు చూపించాల్సి ఉంటుంది. ఇక వరంగల్ పార్లమెంట్ పరిధిలో మొత్తం 1,893 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. అత్యధికంగా పాలకుర్తి నియోజకవర్గంలో 294 కేంద్రాలు, స్టేషన్‌ఘనపూర్ పరిధిలో 290 కేంద్రాలను ఏర్పాటు చేశారు. అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో 1,783 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా ములుగులో అత్యధికంగా 209, మహబూబాబాద్‌లో 184 పోలింగ్ కేంద్రాలను కేటాయించారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించనున్నారు. దివ్యాంగులు, గర్భిణులు సులువుగా పోలింగ్ కేంద్రాలకు చేరుకునేలా, ఓటరు ఫెలిసిటేషన్ సెంటర్, హెల్ప్ డెస్క్, సిగ్నేజ్, షెడ్, తగిన వెలుగు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే అభ్యర్థికి సంబంధించిన మొత్తం సమాచారాన్ని తెలుసుకునేందుకు వీలుగా 'నో యువర్ క్యాండిడేట్..' యాప్ ద్వారా తెలుసుకునే అవకాశం కల్పించారు. అలాగే ఎన్నికల్లో జరిగే అవకతవకలపై సీ విజిల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చు.

ఎన్నికల ప్రక్రియ కొనసాగనుందిలా..

కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. అదే రోజు నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 26వ తేదీన నామినేషన్ల పరిశీలన, 29వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. మే 13వ తేదీన రాష్ట్రంలోని అన్ని స్థానాలతో పాటు వరంగల్, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు. ఇక వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి వరంగల్ కలెక్టర్, మహబూబాబాద్ స్థానానికి మహబూబాబాద్ కలెక్టర్ ఎన్నికల అధికారులుగా వ్యవహరిస్తారు. అభ్యర్థుల నామినేషన్లను కూడా కలెక్టరేట్లలోనే స్వీకరించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.


'మానుకోట'లో పొలిటికల్ హీట్

మహబూబాబాద్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : లోక్‌సభ ఎన్నికలకు నగారా మోగడంతో మహబూబాబాద్ (మానుకోట) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పొలిటికల్ హీట్ మొదలైంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఇప్పటికే ఖరారవడంతో వారు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. తమ అనుచరగణాన్ని కూడగట్టుకుని.. ప్రచార పర్వంలోకి దిగేతందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం.. మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నాటికి దాదాపు 57 రోజుల వ్యవధి ఉండగా.. ఈ సమయాన్ని సక్రమంగా వినియోగించుకుని తమ సత్తా చాటాలని అభ్యర్థులు వ్యూహరచన చేసుకుంటున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం..

మిగతా 7వ పేజీలో..

వరంగల్ అభ్యర్థులను తేల్చని కాంగ్రెస్, బీజేపీ

లోక్‌సభ ఎన్నికల నగారా మోగడంతో ఉమ్మడిజిల్లాలో రాజకీయం వేడెక్కుతోంది. ఇప్పటికే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ తమ అభ్యర్థులను ఖరారు చేయడంతో వారు ప్రజాక్షేత్రంలోకి దిగారు. ఇక వరంగల్ లోక్‌సభ స్థానానికి బీఆర్ఎస్ తన అభ్యర్థిగా కడియం కావ్య పేరును ప్రకటించగా.. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులెవరే ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ క్రమంలో ఆయా పార్టీల కేడర్ అయోమయానికి గురవుతోంది. మే 13న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో అభ్యర్థుల ప్రకటన విషయంలో కాంగ్రెస్, బీజేపీ మరికొంత సమయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే బీజేపీలోకి మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌ను ఆదివారం చేర్చుకుని, అభ్యర్థిగా ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇక కాంగ్రెస్‌లోనే 50మందికి పైగా ఆశావహులు ఉండటంతో వారిలో ఎవరిని ఎంపిక చేస్తారనే ఉత్కంఠ ఆ పార్టీ కేడర్‌లో కనిపిస్తోంది.



వరంగల్‌లో 18,16,429మంది, మానుకోటలో 15,26,998 ఓటర్లు

వరంగల్ లోక్‌సభ పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలు ఉండగా.. గత నెల 8వ తేదీ వరకు నమోదైన మొత్తం ఓటర్లు 18,16,429మంది. వీరిలో మహిళలు 9,23,510మంది కాగా, పురుషులు 8,92,527 మంది ఉన్నారు. 392 మంది ఇతరులు ఉన్నారు. వరంగల్ ఎంపీ స్థానంలో పురుషుల కంటే మహిళలు 30,983 మంది అధికంగా ఉన్నారు. అలాగే మహబూబాబాద్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాల్లో మొత్తం 15,26,998 మంది ఓటర్లుండగా వీరిలో మహిళలు 7,81,339 మంది, పురుషులు 7,45,554 మంది, 105 మంది ఇతరులున్నారు. ఇక్కడ కూడా మహిళ ఓటర్లు 35,785 మంది అధికంగా ఉన్నారు. కాగా, వరంగల్ పార్లమెంట్ పరిధిలో 2019కంటే ఓటర్లు భారీగా పెరిగారు. 2019లో 15,78,335మంది ఉంటే ఈసారి 18,16,429మంది ఉన్నారు. ఈ ఐదేళ్లలో 2,38,094 మంది ఓటర్లు పెరిగారు. అలాగే మహబూబాబాద్ లోక్‌సభ పరిధిలో 2019లో 13,36,286 మంది ఉంటే ఈసారి 15,26,998 ఓటర్లున్నారు. గత ఐదేళ్లలో 1,90,712మంది పెరిగారు. తుదిజాబితా నాటి ఈ సంఖ్య ఇంకా పెరుగుతుందని అంచనా.

వరంగల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధి ఓట్లు..

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
స్టేషన్‌ఘనపూర్	1,24,659	1,27,948	01	2,52,608
పాలకుర్తి	1,26,256	1,28,533	13	2,54,802
పరకాల	1,08,156	1,14,105	02	2,22,263
వరంగల్ పశ్చిమ	1,38,594	1,43,095	14	2,81,703
వరంగల్ తూర్పు	1,24,707	1,31,428	339	2,56,474
వర్ధన్నపేట	1,33,524	1,38,514	17	2,72,055
భూపాలపల్లి	1,36,631	1,39,887	06	2,76,524
మొత్తం	8,92,527	9,23,510	392	18,16,429

మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధి ఓట్లు..

నియోజకవర్గం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం
డోర్నకల్	1,08,931	1,13,165	07	2,22,103
మహబూబాబాద్	1,26,290	1,31,449	47	2,57,786
నర్సంపేట	1,14,891	1,20,104	09	2,35,004
ములుగు	1,13,413	1,18,935	26	2,32,374
పినపాక	99,608	1,03,525	05	2,03,138
ఇల్లందు	1,09,632	1,14,818	04	2,24,454
భద్రాచలం	72,789	79,343	07	1,52,139
మొత్తం	7,45,554	7,81,339	105	15,26,998

ఐదేళ్లలో పెరిగిన ఓటర్లు..

పార్లమెంట్ స్థానం	2019	2024	పెరిగిన ఓట్లు
వరంగల్	15,78,335	18,16,429	2,38,094
మహబూబాబాద్	13,36,286	15,26,998	1,90,712



మాట్లాడుతున్న సీతారాంనాయక్

పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా

- బీజేపీ ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్

మహబూబాబాద్ రూరల్, మార్చి 16 : మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్ అన్నారు. మానుకోట జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సామాన్య కార్యకర్తగా పని చేశానని చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించానని పేర్కొన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతోందన్నారు. ప్రధాని మోదీ 10 సంవత్సరాలు అవినీతి రహిత పాలన అందించారని, తిరిగి మూడోసారి ప్రధానిని చేయడం కోసం ప్రతీ కారకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీని ఆ పార్టీ నేతలు ఒక్కొక్కరు బయటకు వెళ్తున్నారన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు, ఒద్దిరాజు రాంచందర్‌రావు, మాధవపెద్ది శశివర్ధన్‌రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, రామడుగు వెంకటాచారి, సురేందర్, ఫైండ్ల శ్రీనివాస్, భూక్య సంగీత, విజేందర్, ఇందు భారతి, రేష్మా, పెంటయ్య పాల్గొన్నారు.

పాలకులం కాదు.. సేవకులం

- వందరోజుల్లో ఐదు గ్యారెంటీల అమలు
- ఎన్నికల్లో లబ్ధికోసమే బీఆర్ఎస్, బీజేపీ డ్రామాలు
- పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలి
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖమంత్రి పొంగులేటి



సమావేశంలో ప్రసంగిస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

మహబూబాబాద్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): తాము పాలకులం కాదని.. ప్రజాసేవలకులమని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టఫలితమే తమకు ఈ పదవులు వరించాయని పేర్కొన్నారు. మహబూబాబాద్ బాలాజీ గార్డెన్స్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని శనివారం అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మనిషిని మనిషిగా చూడని ప్రభుత్వాన్ని గద్దెదించి, ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువచ్చారని చెప్పారు.ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా ఆరు గ్యారెంటీల్లో వందరోజుల్లోనే ఐదింటిని అమలు చేశామని తెలిపారు. ఈ ఏడాదిలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లకు ఒక్కొక్క ఇంటికి రూ.5 లక్షల చొప్పున కాంగ్రెస్ సర్కార్ అందిస్తుందని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ ద్వారా 11,052 టీచర్ పోస్టులను భర్తీ చేయనున్నామన్నారు. గత బీఆర్ఎస్ తప్పిదం వల్ల తెలంగాణలో నీటి కష్టాలు ఆరంభమయ్యాయని కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు సీఎం కేసీఆర్ కాజేశారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల్లా పని చేయాలని ఆయన కోరారు.

ఎమ్మెల్సీ కవితను ఏడాది క్రితం ఎందుకు అరెస్టు చేయలేదు?

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధికోసమే బీఆర్ఎస్, బీజేపీ డ్రామాలు ఆడుతున్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్సీ కవితను ఏడాది క్రితమే ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. గతంలో ఎంపీగా, కేంద్ర మాజీమంత్రిగా మానుకోట పార్లమెంటరీ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన బలరాంనాయక్‌నుభారీమెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలనుకాదని, బీఆర్ఎస్ నేతలను పార్టీలో చేర్చుకునేది లేదని స్పష్టం చేశారు.

ఆశీర్వదించండి, మరింత అభివృద్ధి చేస్తా

- ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాన్నిమరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ అన్నారు. గత అనుభవాన్ని జోడించి మరిన్ని నిధులను తీసుకవచ్చే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ మాట్లాడుతూ పోరాటాల అడ్డా.. మానుకోటగడ్డా అని మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియశీల పాత్ర పోషించిన ఈ గడ్డ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మాట్లాడుతూ పదేళ్ల కాలంలో కాంగ్రెస్ శ్రేణులు ఎంతో అణిచివేతకు గురయ్యారని, వారి కష్టాలను తీర్చేందుకు ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, మహిళ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధాబాయి, విజయబాయి, ఝాన్సీ, గుగులోతు దస్రునాయక్, బానోత్ ప్రసాద్, చల్లా లింగారెడ్డి, కత్తి స్వామి, హెచ్.వెంకటేశ్వర్లు, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎదళ్ల యాదవరెడ్డి, నీరుటి లక్ష్మీనారాయణ, రియాజ్, హారుణ్ పాల్గొన్నారు.

కవిత అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆందోళనలు

- మానుకోటలో మాజీ ఎమ్మెల్యే, జడ్పీ చైర్‌పర్సన్
- తొర్రూరులో పాల్గొన్న మాజీ మంత్రి దయాకర్‌రావు



మానుకోట ఆందోళనలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, కార్యకర్తలు



తొర్రూరులో జరిగిన ధర్నాలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మహబూబాబాద్ టౌన్, మార్చి16 : మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండలాల్లో ధర్నాలు నిర్వహించారు. మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూసెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత పోరాటం చేశారని అందుకు ఓర్వలేక ఆమెను అరెస్టు చేయించారని విమర్శించారు. ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌కు కేసులు, అరెస్టులు కొత్తేమి కాదని చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్‌ను బదనాం చేసి ఎంపీ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి బీజేపీ, కాంగ్రెస్ కలిసి ఆడుతున్న నాటకమని విమర్శించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేస్తున్నాయో ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. జడ్పీ చైర్‌పర్సన్ ఆంగోతు బిందు మాట్లాడుతూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కావాలని కొట్లాడిన ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లకు ప్రజలు తగిన బుద్ధిచెబుతారని అన్నారు. కార్యక్రమంలో ఫరీద్, రావుల శ్రీనాథ్‌రెడ్డి, నాయిని రంజిత్, తేళ్ల శ్రీను, సుధగాని మురళి, దారా యాదగిరిరావు, గోగుల రాజు, లూనావత్ అశోక్‌నాయక్, ఆవుల వెంకన్న, ముత్యం వెంకన్న, నర్సింగం వెంకన్న, దాసరి రావిష్, భూక్య సునిత, మందుల రఘు, కత్తుల ఏలేందర్, మంగలంపల్లి రాజ్‌కుమార్, ఆంగోతు కషన్, నర్సింహనాయక్, గుట్టయ్య అసిఫ్, షరీఫ్ పాల్గొన్నారు.

- ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని మానుకోట మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను నష్టపర్చి బీజేపీ లబ్ధి పొందేందుకు కేంద్రం కుట్రలు పన్నిందని ఆరోపించారు.
- ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ బీజేపీ కుట్రపూరిత రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఎంపీపీఅంజయ్య, జడ్పీటీసీ శ్రీనివాస్, సీతారాములు, కుర్ర శ్రీను, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.
- గార్ల నెహ్రూసెంటర్‌లో బీఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, కోఆప్షన్ సభ్యులు కదీర్‌బాబా, రాధాకృష్ణ, బుడిగె మురళి, గణేష్, రమేష్, యాకూబ్‌పాషా, వెంకట్, చంటి పాల్గొన్నారు.
- బయ్యారంలో జరిగిన ఆందోళనలో జడ్పీ చైర్‌పర్సన్ బిందు, బీఆర్ఎస్ నాయకులు ఐలయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.



ఎస్సెస్సీ పరీక్షలకు సర్వం సిద్ధం

- రేపటి నుంచి ప్రారంభమయ్యే ఎగ్జామ్స్‌కు ఏర్పాట్లు పూర్తి
- జిల్లా వ్యాప్తంగా 49 సెంటర్లు, హాజరుకానున్న 8,191 మంది విద్యార్థులు
- ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు..
- 5 నిమిషాలు ఆలస్యమైతే నో ఎంట్రీ

8

WANTED
ORBIT, a reputed residential school requires the following posts for the Academic year 2024-2025
Teaching
Candidates, with depth of Subject knowledge, Proficiency in English with Smart communication skills required for
★ All Subjects (Regular) For High / Middle School
★ IIT / NEET Faculty (Maths, Phy, Chem & Bio)
★ Written Test on 17th & 24th March (Sunday) from 10.00 am to 4.00 pm
Non-Teaching
★ Accountant - 1 ★ PET(M/F) - 2 ★ Campus Incharges (M/F) - 2
★ D.T.P. Operator - 1 ★ Cooks - 2 ★ Asst. Cooks - 2 ★ Dhobi - 4
★ Interview on 17th & 24th March (Sunday)
"EDUCATING TOMORROW'S LEADERS" Estd : 2011
ORBIT e-techno school ...for the next generation
Baopet 'X' Road, Yellapur, Hasanparthy, Hanamkonda. Cell : 9550674705

RAMAN GROUP OF SCHOOLS
Subedari, Madikonda
We require dedicated, Skillful and dynamic Staff for the following posts :
TEACHING STAFF
High School and Middle School :
All Subjects including IIT Foundation Maths, Physics & Chemistry
Primary Teachers : All Subjects ✦ Pre-Primary Teachers
✦ P.E.T's (Male & Female) ✦ Clerks ✦ Art & Craft Teacher
✦ Music Teacher ✦ Computer Instructor ✦ DTP Operator
✦ Dance Teacher
NON TEACHING STAFF
✦ Wardens : Male & Female ✦ Dhobi ✦ Van Drivers
✦ Security Guards ✦ Attenders ✦ Assistant Cooks
✦ Scavengers
Note : Fluency in English is Compulsory for all Teaching Staff
Interested Candidates can visit our Day - Scholar Campus at Subedari from 18-03-2024 to 20-03-2024 between 1 PM and 5 PM along with Resume for Written Test, Demo & Interview Teaching Staff, Interview - Non Teaching Staff
For Details Contact :
9959786880, 7674930522

VIHAN PUBLIC SCHOOL
PEMBARTHY, HASANPARTHY, HANAMKONDA
We are inviting job application for following positions Young, Dynamic, Hard working, Dedicated and Experienced Teachers can apply.
WANTED
★ TELUGU ★ HINDI ★ MATHEMATICS ★ ENGLISH
★ SCIENCE ★ PHYSICAL SCIENCE ★ SOCIAL STUDIES
★ P.E.T (Male/Female) ★ MUSIC, DANCE, ARTS AND CRAFTS
★ FRONT OFFICE ★ MALE WARDENS ★ FEMALE WARDENS
IIT FOUNDATION TEACHERS
Mathematics, Physics, Chemistry, Biology
Also need PRO's, Computer instructors, Cooks, Attenders, Bus Drivers, Security Guards, Scavengers and Helpers
Well qualified and CBSE experienced candidates with fluency in English can attend Demonstration class and Interview with all original certificates.
21st and 24th of March 2024 at 10.00 am onwards
Interested and Eligible candidates can walk in or resume @ vihanpublicschool1942@gmail.com
Contact : 9111 704 999, 9111 714 999

WANTED
TEJASWI, The pride of Tricities, imparting quality education, good discipline and allround development of the child in the Tri-cities for the last 30 years invites to "Join our dynamic educational Team! we're seeking Passionate and dedicated Faculty to Inspire Young Minds". If you have a Love for Teaching and expertise in any Subject, Attend now, and be a part of shaping the future of the Children. Competitive compensation and Supportive work environment await.
❖ Telugu ❖ Hindi ❖ English ❖ Mathematics
❖ General Science ❖ Social Studies ❖ Physics
❖ Biology ❖ Chemistry ❖ Drawing Teacher
❖ Pre-Primary Trained Teachers
❖ Music, Dance, Arts & Crafts ❖ P.E.Ts
❖ IIT FOUNDATION TEACHERS
❖ Mathematics ❖ Physics ❖ Chemistry ❖ Biology
Well Qualified and experienced candidates with fluency in English can attend Demonstration Class and interview with all Origianal Certificates.
Attractive Salary will be given for deserved Candidates.
Date Of Demonstration Class & Interview:
17th, 18th & 19th March 2024, 10-00 am onwards...
TEJASWI EDUCATIONAL INSTITUTIONS
STATE AND CBSE
Naimnagar, HANUMAKONDA
Send your resume to tejaswischool@yahoo.com
Ph: 7207206792, 9849037725

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్	SVC శివశక్తి ఎ/సి - కాప్రా
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జీవీకే - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్సెస్ సత్య - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినీటౌన్ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్- అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	స్కైమాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రెస్టేస్ మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఎఎఐ నోమ - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారాకరామ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ	వైజయంతి 70 ఎ/సి - నాచారం
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	BR హైటెక్ - మాదాపూర్
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
భుజంగ/రంగ 70 - జీడిమెట్ల	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
VLS శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	ASIAN ముకుంద్ 70 - మేడ్చల్

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎషియన్ 70 - వరంగల్
అమృత 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
సూర్య క.మం. - మహబూబాబాద్

శ్రీనివాస 70 - పెద్దపల్లి
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
సాయికృష్ణ - మెట్‌పల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల

నిజామాబాద్
గీతా - నిజామాబాద్

శ్రీనివాస - కోదాడ
విష్ణురామ్ సినిమాస్ - కోదాడ
మనోజ్ 70 - దేవరకొండ
శ్రీనివాస 70 - చౌటుప్పల్

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
జెమిని - మంచిర్యాల
నారాయణ 70 - నిర్మల్

ఖమ్మం **కరీంనగర్** **మెదక్** **మహబూబ్‌నగర్** **నల్గొండ** **రంగారెడ్డి** **రాయచూర్**

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట	ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659 మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రపంచానికి నూతన ఆవిష్కరణలు అందించాలి

ఎస్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో న్యాక్ చైర్మన్ అనిల్ సహస్ర బుద్ధే

హసన్‌పర్తి, మార్చి 16 : యువ ఇంజనీర్లు ప్రపంచానికి నూతన ఆవిష్కరణలను అందించాలని ఎగ్జిక్యూటివ్ కమిటీ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిడేషన్ చైర్మన్ అనిల్ సహస్ర బుద్ధే అన్నారు. హసన్‌పర్తి మండలం అనంతసాగర్ వద్దగల ఎస్సార్ యూనివర్సిటీలో శనివారం ప్రథమ స్నాతకోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువ ఇంజనీర్లు సాంకేతిక పరిజ్ఞానంతో సమస్యలను పరిష్కరించే వారిగా ఉండి, నూతన ఆవిష్కరణలకు తోడ్పడాలన్నారు. యూనివర్సిటీ కల్పించే సదుపాయాలతో అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కృత్రిమ మేధస్సు, మెషిన్ లర్నింగ్, డ్రోన్స్, రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతతో ప్రపంచం ముందుకు వెళుతుందన్నారు. భారతదేశం సైన్స్ అండ్ టెక్నాలజీలో మార్గదర్శిగా నిలిచిందన్నారు. అందుకు నిదర్శనం చంద్రయాన్, ఆదిత్య మిషన్, థోరియం రియాక్టర్లు, వందేభారత్ రైళ్ల నిదర్శనమన్నారు. ఎన్ఈటీఎఫ్, పీఎంకేవీవై, ఎన్ఎసీసీ, ఎన్ఎస్ఎం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా సాంకేతిక నైపుణ్యాలు అందుతున్నాయని పేర్కొన్నారు. యూనివర్సిటీ చాన్స్‌లర్ ఎనగందుల వరదారెడ్డి మాట్లాడుతూ.. 45ఏళ్లుగా విద్యారంగంలో సేవలందిస్తున్నట్లు తెలిపారు. 2002లో ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించి, ఎన్ఏఏసీ, ఎన్‌బీఏ, యూజీసీ అక్రిడియేషన్స్ పొంది, 2023లో జాతీయ స్థాయిలో 98వ స్థానం సాధించి, నూతన ఆవిష్కరణలతో జాతీయ స్థాయిలో అటల్ ర్యాంకింగ్‌లో ప్రథమ స్థానం పొందినట్లు పేర్కొన్నారు. సినీ గేయ రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ.. ఆర్ఆర్ఆర్ చిత్రం ద్వారా ఆస్కార్ అవార్డు రావడం, ఎస్సార్ వర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ రావడం జీవితంలో మరిచిపోలేనివన్నారు. చదువు నేర్చుకున్న గురువుతోనే డాక్టరేట్ అందుకోవడం సంతోషదాయకమన్నారు. అనంతరం చంద్రబోస్‌కు గౌరవ డాక్టరేట్ పట్టాను, విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రో చాన్స్‌లర్ ఎనగందుల మధుకర్‌రెడ్డి, వైస్ చాన్స్‌లర్ దీపక్ గార్గ్, రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనారెడ్డి, కన్వోకేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ సీవీగురురావు, డీన్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అనిల్ సహస్ర బుద్ధే

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 8.00AM
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 8.00am	మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 8.00am
సుష్మ 70 - వనస్థలిపురం 8.00am	భుజంగ 70 - జీడిమెట్ల 8.00am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రెస్టేస్ మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎఎఐ నోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్సెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంత్రామాల్- అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

VAISHNAVI ARTS 8801447725

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



కళారత్న మూవీస్ 7815971127/ 9848028739

SUPER HIT నేడే చూడండి



శాంతి 70ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,6.30	తాక్యూరి 70 - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00	ఆర్తి 70ఎంఎం - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 5.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 10.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20pm
PVR ఎఎఐ నోమ - మల్లాపూర్ 4.50pm
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.25pm
మిరాజ్ సినిమాస్ - చందానగర్ 8.15pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 6.00,9.00
జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,10.30

NAVODAYA PICTURES 9505093322, 9848028739

విజయయాత్ర

ఈ చిత్రానికి అఖండ ఘనవిజయం చేకూర్చిన అభిమాన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలియజేయడానికి ఈ చిత్ర నటీనటులు, సాంకేతిక నిపుణులు మరియు ముఖ్య అతిథి **బండి సంజయ్** గారు ఈ రోజు మధ్యాహ్నం 2.00 గంటల ఆటకు **మమత** - కరీంనగర్ మొదటి ఆటకు **అమృత** - హన్మకొండ, రెండవ ఆట 9.00 గంటలకు **జెమిని** - వరంగల్‌కు విచ్చేయుచున్నారు.



సంధ్య 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound


రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15

ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,6.00	అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.00,2.15,6.00,9.15	అలంకార్ 70 - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	సంతోష్ 70ఎంఎం - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
ఇంద్ర నాగేంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్ 11.00,2.30	SVC సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	సాయిరాం 70 - పోచంపల్లి 11.15,2.30
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా 11.15,2.30,6.15,9.30	శ్రీ సాయిపూజా 70 ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.15,6.15,9.30	శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట 11.00,2.15,6.00,9.15	శ్రీకృష్ణ 70 ఎంఎం - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎంఎం - బోరబండ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,6.15,9.45	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30	శ్రీదేవి 70 - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	SV సినీస్క్వేర్ 70 - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	వెంకటసాయి 70ఎంఎం - కీసర 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70ఎంఎం - ఆబిడ్స్ 11.30,2.30,6.15,9.15	రంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15	వెంకటేశ్వర 70 ఎంఎం - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	శివపార్వతి 70 - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	శెట్టి సినిమా ఎ/సి - చౌదరిగూడ 11.00,2.00,6.00,9.00
	వైజయంతి 70 ఎంఎం - నాచారం 11.00,2.00,6.00,9.00	మహేశ్వరి 70 - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.10,12.00,5.35	INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40PM	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.50,1.35,7.35,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30
AMB ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.05,1.05,4.15,10.25	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 1.30PM	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.35,4.30,7.35,10.30	మూవీటైమ్ - అమీర్‌పేట 1.25,7.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30PM	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35PM	ఏషియన్ రాధిక - కాప్రా 10.45,4.30,10.40	స్కైమాల్ - సనత్‌నగర్ 10.00,1.15,10.30
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.50,7.50	INOX నెక్సెస్ సత్య - కవాడిగూడ 10.50PM	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	టివోలి - సికింద్రాబాద్ 10.40PM
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 11.00AM	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.10PM		విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,4.45,10.30
	మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.30PM		
	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.55PM		

BHUVANESHWARI PICTURES

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00.2.15.6.00.9.15

SVC ఈశ్వర్ - అత్తాపూర్ 2.00,9.00	SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.30,6.00,9.30


మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	సినీటౌన్ - మియాపూర్ 10.15,5.05	జ్యోతి 70 - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	తాక్యూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	సుష్మ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.45	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15	భుజంగ 70 - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ - మూసాపేట్ 11.30,2.45,6.30,9.45	BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00	గణేష్ 70 - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
టివోలి 70ఎంఎం - సికింద్రాబాద్ 1.45,7.40	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,7.10		ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 12.00,2.45,8.10,10.50	INOX ఎం.పి మాల్ - కాచిగూడ 10.50,7.35,10.30	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.30,1.30,4.30,7.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.30,7.35,10.15	INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.15,3.50,7.15,10.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.10,4.35,11.00	INOX నెక్సెస్ సత్య - కవాడిగూడ 10.10,1.20,7.45,11.00	సినిమాస్ - బాలానగర్ 11.50,7.20
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.00,2.15,4.55,7.45,11.00	INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.05,1.15,6.45,10.40	సినిమాస్ - చందానగర్ 11.00,7.20
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 10.15,7.20	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.50,2.05,7.55,11.00	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి

SUPER HIT నేడే చూడండి



మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 10.30AM | తాక్యూరి - ఇసిఐఎల్ 11.00AM







లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం

- తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథే
- ఏసీబీ, హనుమకొండ రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టుల ప్రారంభం

వరంగల్ లీగల్, మార్చి 16 : లోక్ అదాలత్‌తో కేసుల సత్వర పరిష్కారం సాధ్యమవుతుందని, ఇందులో వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టులు ముందున్నాయని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథే ప్రశంసించారు. శనివారం వరంగల్, హనుమకొండ కోర్టుల సముదాయంలో కొత్తగా ఏర్పాటు చేసిన అవినీతి నిరోధక వరంగల్ ప్రత్యేక కోర్టు (ఏసీబీ), హనుమకొండ రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఈ-సేవా కేంద్రం, రికార్డుల డిజిటలైజేషన్ కేంద్రాన్ని జస్టిస్ అలోక్ అరాథే ప్రారంభించారు. అనంతరం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా మొత్తం 3,43,182 కేసులు పరిష్కారంకాగా, వరంగల్ కోర్టు పరిధిలో 4713, హనుమకొండ జిల్లా కోర్టు పరిధిలో 3,501 కేసులు పరిష్కారమయ్యాన్నారు. లోక్‌అదాలత్ ద్వారా ఈ రెండు కోర్టుల పరిధిలో అత్యధికంగా కేసులు పరిష్కారం కావడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసుల సత్వర కృషి చేసినందుకు జ్యుడీషియల్ సిబ్బందిని ప్రధాన న్యాయమూర్తి అభినందించారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసికట్టుగా కృషి చేసినందు వల్లనే ఇది సాధ్యమైందన్నారు.



హనుమకొండ రెండో అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథే

న్యాయవ్యవస్థ అంకితభావంతో అర్థవంతమైన పాత్ర పోషించడం ద్వారానే సమాజంలో వెలుగులను నింపగలుగుతామని జస్టిస్ అలోక్ అరాథే అన్నారు. కేసుల పరిష్కారంలో న్యాయమూర్తులు, న్యాయవాదుల పరస్పర సహకారం కీలకమైందన్నారు. ఉభయులు పరస్పర సహకారం, సమన్వయంతోనే కేసులు సత్వరం పరిష్కారం అవుతాయన్నారు. వరంగల్ కోర్టు సముదాయంలో శనివారం ప్రారంభమైన ఈ-సేవా కేంద్రం ఎంతో ఉపయుక్తమైందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారి దీనిని ఏర్పాటు చేసినట్టు చెప్పారు. దీని కొనసాగింపుగా ఈనెల 23న నల్లగొండ జిల్లాలో కూడా ఈ-సేవా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ-సేవా కేంద్రాన్ని న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవడం ద్వారా కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ-సేవా కేంద్రం ద్వారా హైకోర్టు వరకు రావలసిన అవసరం లేకుండా ఇక్కడి నుంచే కేసులను దాఖలు చేయడంతో పాటు ఆన్‌లైన్‌లో వాదనలు వినిపించే అవకాశం ఉందన్నారు. కోర్టు ప్రాంగణంలో కొత్తగా అందుబాటులోకి తీసుకువచ్చిన డిజిటల్ కేంద్రం సౌకర్యాన్ని ప్రస్తావిస్తూ కేసులకు సంబంధించిన దస్తావేజులు కాలక్రమంలో దెబ్బతింటున్న దృష్ట్యా వాటిని శాశ్వతంగా భద్రపరిచేందుకు డిజిటలైజేషన్ ఎంతో ఉపయోగపడుతుందని, ఈ సౌకర్యం వరంగల్ జిల్లా కోర్టు సముదాయంలో అందుబాటులోకి వచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు. దీనిని న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని జస్టిస్ అలోక్ అరాథే కోరారు. బార్ అసోసియేషన్ల ప్రతినిధులు తన దృష్టికి తెచ్చిన జిల్లా కోర్టు సముదాయంలోని సమస్యలను, డిమాండ్లను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

జిల్లా పోర్టు పోలియో జడ్జి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ జె.లక్ష్మణ్ మాట్లాడుతూ.. జూనియర్ న్యాయవాదులకు వర్క్‌షాపులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిమెంట్ల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. హైకోర్టు జడ్జి జస్టిస్ నామవరపు రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ఐదుకోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, హనుమకొండ, వరంగల్ జిల్లాల వ్యాప్తంగా కూడా 30వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. న్యాయమూర్తులు, న్యాయవాదులు చిత్తశుద్ధితో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. వరంగల్ జిల్లాతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. హైకోర్టు మరో జడ్జి జస్టిస్ టి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ.. కోర్టు సముదాయంలో కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈ-సేవా కేంద్రం ద్వారా న్యాయవాదులు తమ కేసుల దస్తావేజులను ఉచితంగా స్కాన్ చేసుకోవచ్చునని తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రధాన న్యాయమూర్తి

తొలుత హనుమకొండ జిల్లా ప్రధాన జడ్జి ఎం.క్రిష్ణమూర్తి స్వాగతోపన్యాసం చేశారు. వరంగల్, హనుమకొండ కోర్టు సముదాయం ప్రాముఖ్యత, ఓరుగల్లు జిల్లా చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. వరంగల్ జిల్లా జడ్జి కోక రాధాదేవి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తొలుత జస్టిస్ అరాథే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్ల అధ్యక్షులు వై.శ్యాంసుందర్ రెడ్డి, ఈ.ఆనంద్ మోహన్, రాష్ట్ర బార్‌కౌన్సిల్ సభ్యులు భైరపాక జయాకర్, దుస్సా జనార్దన్, హైకోర్టు రిజిస్ట్రార్ నందికొండ నర్సింగరావు, ఉభయ జిల్లాల అదనపు జిల్లా జడ్జిలు, సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు, సీనియర్, జూనియర్ మహిళా న్యాయవాదులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆహూతులతో కోర్టు ప్రాంగణం కిటకిటలాడింది. కార్యక్రమం ఆద్యంతం అహ్లాదకర వాతావరణంలో జరిగింది.

అంతకుముందు పది కోర్టుల భవన సముదాయం ముందుగల కాకతీయ కళాతోరణం ఎదుట జిల్లా న్యాయమూర్తులు, అదనపు న్యాయమూర్తులు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాథేతో కలిసి గ్రూప్ ఫొటోలు దిగారు. సమావేశం అనంతరం బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ముఖ్య అతిథులను సత్కరించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అరాథే శనివారం రాత్రి ఇక్కడే బస చేస్తారు. ఆదివారం హనుమకొండలోని వేయి స్తంభాలగుడి, భద్రకాళి దేవాలయం, ములుగులోని రామప్ప గుడిని సందర్శిస్తారు. కాగా, ఆదివారం నర్సంపేటలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టును జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ కె.లక్ష్మణ్ ప్రారంభిస్తారు.

లోక్ అదాలత్‌లో 8,214 కేసుల పరిష్కారం

హనుమకొండ జిల్లాలో 3,501, వరంగల్ జిల్లాలో 4,713

వరంగల్ లీగల్, మార్చి 16 : జాతీయ రాష్ట్ర న్యాయ సేవా సంస్థల ఆదేశాల మేరకు శనివారం జిల్లా కోర్టు సముదాయంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 8,214 కేసులను పరిష్కరించినట్టు వరంగల్, హనుమకొండ జిల్లా జడ్జిలు కె.రాధాదేవి, ఎం.క్రిష్ణమూర్తి తెలిపారు. వరంగల్ జిల్లాలో తొమ్మిది బెంచీలు ఏర్పాటుచేసి 49 సివిల్ కేసులు, 28 రోడ్డు ప్రమాద బీమా కేసులు పరిష్కరించి బాధితులకు రూ.కోటి 40లక్షల 92వేల 176 నష్టపరిహారం చెల్లించారు. 4,164 క్రిమినల్ కేసులు, 5 ప్రీలిటిగేషన్ కేసులు, 13 బీఎస్ఎన్ఎల్ కేసులు పరిష్కరించినట్టు తెలిపారు. హనుమకొండ జిల్లా పరిధిలో 39 సివిల్ కేసులు, 24 మోటారు ప్రమాద బీమా కేసులు పరిష్కరించి బాధితులకు రూ.1,13,75,000 నష్టపరిహారం అందించినట్టు న్యాయమూర్తులు తెలిపారు. 3455 క్రిమినల్ కేసులు, 7 బీఎస్ఎన్ఎల్ కేసులు కూడా పరిష్కరించారు.

అంతకుముందు ఉదయం 10.30 గంటలకు న్యాయసేవా సంస్థ భవన్‌లో లోక్ అదాలత్ కార్యక్రమాన్ని హనుమకొండ, వరంగల్ జిల్లా జడ్జిలు ప్రారంభించారు. హనుమకొండ జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి ఉపేందర్ రావు, వరంగల్ జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి సాయికుమార్, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, అదనపు జిల్లా జడ్జిలు, వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్ల అధ్యక్షులు ఎలుకుర్తి ఆనంద్ మోహన్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, న్యాయవాదులు, వివిధ బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.



లోక్‌అదాలత్‌ను ప్రారంభిస్తున్న వరంగల్ జిల్లా జడ్జి రాధాదేవి

'మానుకోట'లో పొలిటికల్ హీట్

(5వ పేజీ తరువాయి)

ములుగు మొదలుకుని నర్సంపేట, మహబూబాబాద్, డోర్నకల్, ఇల్లెందు, పినపాక, భద్రాచలం వరకు మొత్తం ఏడు ఏజెన్సీ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో విస్తరించి ఉంది. అయితే ప్రచార వ్యవధికాలానికి ఒకట్రెండురోజుల ముందే ఆయా నియోజకవర్గాలను చుట్టి రావడంతో పాటు అన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేసేందుకు నేతలు సమాయత్తమవుతున్నారు. తమ పార్టీల అగ్రనేతల సభలు, రోడ్‌షోల నిర్వహణకు కసరత్తు చేసుకుంటున్నారు. ముందస్తుగానే అసెంబ్లీ నియోజవర్గాల వారీగా పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నారు. తొలుత పార్టీ టికెట్ ఖరారు చేసుకున్న సిట్టింగ్ బీఆర్ఎస్ ఎంపీ మాలోతు కవిత తన తండ్రి, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్ సొంత నియోజకవర్గంలోని మరిపెడ నుంచి ప్రచారం ఆరంభించారు. కాంగ్రెస్ రెండవ జాబితాలో చోటు దక్కించుకున్న కేంద్రమాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ రెండ్రోజుల కిందట మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ పరిధి భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమానికి హాజరై తన ప్రచార పర్వానికి అక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. తాజాగా బీజేపీ అభ్యర్థి, మాజీ ఎంపీ అజ్మీర సీతారాంనాయక్ నర్సంపేట నియోజకవర్గం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టి గూడూరు మీదుగా డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో శనివారం పర్యటించారు. అయితే ఈ ముగ్గురు పార్లమెంట్ నియోజకవర్గానికి పాత ముఖాలే కావడంతో తమతమ హయాంలో చేసిన అభివృద్ధిని చెప్పుకోవడంతో పాటు పరిచయాలతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

కోడ్‌తో సామాన్యులకు సంకటమే..

సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతోనే ఎన్నికల కోడ్ శనివారం నుంచే అమల్లోకి రావడం, సుమారు రెండునెలల పాటు ఈ కోడ్ అమల్లో ఉండనుండటంతో సామాన్యులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలున్నాయి. ఎవరైనా రూ.50వేల కంటే ఎక్కువ నగదుతో వెళ్లాల్సి వస్తే వాటికి సంబంధించిన సరైన ఆధారాలు చూపాలి. లేదంటే అధికారులు ఆ నగదును సీజ్ చేస్తారు. అయితే ప్రస్తుతం వివాహ శుభకార్యాల సమయం కావడం, ముఖ్యంగా ఏప్రిల్ 26 వరకు ఎక్కువ ముహూర్తాలు ఉండడంతో పెళ్లిళ్లు, ఇతరత్రా శుభకార్యాలకు అవసరమైన బంగారం, దుస్తులు, ఇతర వస్తువులు ఖరీదు చేసేందుకు వధూవరుల బంధువర్గాలు ఇతర ప్రాంతాలకు వెళుతుంటారు. ఈ క్రమంలో అధిక మొత్తంలో నగదును తీసుకువెళ్లాల్సి ఉంటుంది. నగదు తీసుకువెళ్లకుండా ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు చేసే అవకాశాలున్నప్పటికీ ఆన్‌లైన్ విధానంలో చెల్లించే వాటి దుకాణాల వారు ట్రాన్సాక్షన్ చార్జీల పేరుతో వసూలు చేస్తుండటంతో చాలా మంది డబ్బు రూపంలోనే ఇచ్చేందుకు ఆసక్తి చూపుతుంటారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాలకు చెందిన వారికి డిజిటల్ చెల్లింపులపై అంతగా అవగాహన లేని వారు డబ్బును తీసుకెళుతుంటారు. అలాంటి వారికి ఎన్నికల కోడ్ తనిఖీలు కొంత సంకటంగా మారే అవకాశాలున్నాయి.

అధునాతన పద్ధతిలో గర్భస్థ శిశువు తొలగింపు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

వరంగల్ మెడికల్, మార్చి 16 : ఓ తల్లి గర్భంలో ముగ్గురు శిశువులు ఒకే అమ్నియాటిక్ పొరతో కప్పబడి ఉండగా అత్యంత అధునాతన పద్ధతిలో ఒక శిశువును తొలగించినట్లు హనుమకొండలోని ఫీటల్ మెడిసిన్ సెంటర్ వైద్యురాలు డాక్టర్ శిరీష శనివారం తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ.. వరంగల్‌లో మొట్టమొదటి సారిగా ఈవిధానంలో చికిత్స అందించామన్నారు. వరంగల్ శివనగర్ ప్రాంతానికి చెందిన 15 వారాల గర్భిణి గుగులోతు సంతోష (29) చికిత్స నిమిత్తం తమ వద్దకు వచ్చినట్లు తెలిపారు. ఈమె గర్భంలో ఒకే పొర కింద ముగ్గురు శిశువులున్నట్లు గుర్తించి పొటాషియం క్లోరైడ్ ఇంజనక్షన్‌తో ఒక శిశువును తొలగించే అవకాశం ఉన్నప్పటికీ అది సాధ్యం కాలేదన్నారు. కొన్ని ఇంజక్షన్లు ఇవ్వడం వల్ల ముగ్గురు శిశువులు చనిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కష్టమైన కేసులో ముంబై నుంచి ఓ ప్రత్యేకమైన లేజర్ మిషన్ తెప్పించి క్లిష్టమైన అరుదైన శస్త్రచికిత్సను హనుమకొండలో నిర్వహించామన్నారు. హైదరాబాద్ నగరంలో ఇలాంటి కేసులు ఒకటి రెండు మాత్రమే జరిగాయని తెలిపారు. హైదరాబాద్ నగరంలో 75వేల నుంచి రూ.90వేల వరకు ఖర్చు కానుండగా, హనుమకొండలో మాత్రం రూ.35వేలకే చికిత్స అందించామని తెలిపారు. ప్రస్తుతం గర్భిణితో పాటు ఇద్దరు శిశువులు క్షేమంగా ఉన్నట్లు ఫీటల్ మెడిసిన్ వైద్యురాలు డాక్టర్ శిరీష వెల్లడించారు.



WANTED
★ 24 సంవత్సరాల విద్యా చరిత్ర గల భారతీయ ప్లేస్కూల్ నర్సరీ - 2 వరకే, ఇందిరమ్మ విగ్రహం జంక్షన్. అద్మిషన్లు ప్రారంభమైనవి. విభిన్న విశిష్టలతో ఫలమైన పునాది లక్ష్యం. సంప్రదించండి 8801066232
AJW-5839

కావలెను
★ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేసేందుకు గృహిణులు, ప్రైవేట్ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు కావలెను. జీతం / కమీషన్. పార్ట్ టైమ్ / వర్క్ ఫ్రమ్ హోం, ఇంటర్ పాసై ఉండాలి. సంప్రదించండి 9063020149
AJW-177990

WANTED
★ మా షాప్‌లో పనిచేయుటకు లేడీ వర్కర్స్ కావలెను. Timings : 9.30 to 6 pm, జీతం : 6,500/- మరియు డెలివరీ బాయ్స్ కావలెను Timings : 12 pm to 10 pm, జీతం : 10,000 + అలవెన్స్. సంప్రదించండి 6309708800, 7093763375
AJW-177993

WANTED
★ అమృత వృద్ధ ఆశ్రమంలో పనిచేయుటకు మగ పనిమనిషి కావలెను. వసతి + జీతం ఇవ్వబడును. సంప్రదించండి 9492821341
AJW-177983

WANTED
★ హనుమకొండలో మా సంస్థ నందు పనిచేయుటకు 3 వీలర్ బ్యాడ్జ్ కలిగిన డ్రైవర్ + సప్లై బాయ్ కావలెను. సంప్రదించండి 9666717040, 9390562110
AJW-14210

సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను
★ WGL, HNK నందు గల Show Rooms, Hospitals నందు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. మరియు మా ఆఫీస్ నందు ఆఫీస్ అసిస్టెంట్ వెంటనే కావలెను. జీతం : 10,000/- to 15,000/-. సం.ప్ర. 6309922608.
AJW-0365

WANTED
★ Wanted Pre-Prmary 1st to 7th English, Maths, Science and Social Lady Teachers. Cont : Sunrise Gramar High School, Warangal. 7337599229, 9849732556
AJW-177827

WANTED
★ ఫోటో ఆల్బమ్ డిజైనింగ్ వర్క్ వచ్చి స్టూడియోలో పనిచేయుటకు స్త్రీలు / పురుషులు కావలెను. సంప్రదించండి శ్రీ సూర్య డిజిటల్ స్టూడియో, హన్మకొండ చౌరస్తా. సెల్ : 9399340444
AJW-5858

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్, రిసెప్షనిస్ట్, అర్జెంటుగా కావలెను. జీతం : 8000 - 12000. సం.ప్ర. 8309693457
AJW-177996

WANTED
★ హన్మకొండ వరలక్ష్మి మొబైల్ షాపులో పని చేయుటకు సేల్స్ గర్ల్స్ మరియు టెలికాలర్స్ కావలెను. జీతం : 8000 - 10000. సం.ప్ర. 7013133592, 9182927673
AJW-177994

WANTED
★ శ్రీ గణేష్ కిరాణం కాశిబుగ్గలో పని చేయుటకు వర్కర్స్ కావలెను (పు). 9 AM to 9 PM, Quali : 10th, జీతం 12,000/-, లోకల్ వారికి ప్రాధాన్యత. కాశిబుగ్గ, వరంగల్. సెల్ : 9440280112
AJW-177818

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో విజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మింపబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవీటీ

KUDA PLOT FOR SALE
★ Oglapur Main Road అతి దగ్గరలో 100 ఫీట్ల రోడ్డు, 40 ఫీట్ల రోడ్ గల KUDA Plots కలవు. ధర 7,500/- నుండి 8,999/- వరకు. సంప్రదించండి సిరి - 6301613156
AJW-177991

PLOT FOR SALE
★ వరంగల్ కాశిబుగ్గ వివేకానంద కాలనీలో 92 గజాల ప్లాటు అమ్మబడును. సంప్రదించండి సెల్ : 8328690818, 9848479978
AJW-177985

LAND FOR SALE
★ Narsampet Municipality Nehru Nagar, Dwarakapet Road 300 Gts. for Sale. One Gts. 12,000/-. Cont : 9959612531, 8019250076
AJW-150669

PLOTS FOR SALE
★ GWMC & KUDA అప్రూవ్డ్ లేఅవుట్ చింతగట్టు హన్మకొండలో అన్ని అభివృద్ధి పనులతో అమ్మబడును. కేవలం 15,000/-లకు గజం మాత్రమే. సంప్రదించండి 9849992488
AJW-5857

HOUSE FOR SALE
★ HOUSE FOR SALE : NARSAMPET Near by Angadi Road 300 Sq.Yards. West Face & North Face. Cont : 7097780786
AJW-5636

PLOT FOR SALE
★ మడికొండలో కుడా లేఅవుట్ 333 చ॥గజాల (40x75) గల ప్లాటు అమ్మబడును, నార్త్ ఫేస్, 50 ఫీట్ల రోడ్డు, Hyd. హైవేకు కేవలం 300 మీ॥ గజం ధర : 18,500/-. సంప్రదించండి 8985567987
AJW-177900

FLAT FOR SALE
★ హన్మకొండ చైతన్యపురి కాలనీ NIT దగ్గర సిద్దార్థ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో 2nd Floor East Face, 1504 Sft. Flat అమ్మబడును. సంప్రదించండి 9177999950
AJW-177987

ప్లాటు అమ్మబడును
★ HNK-HYD మెయిన్ రోడ్ నుండి 1.2 కి.మీ. దూరంలో జాగ్రవార (ప్రకాశ్‌రెడ్డి పేట)లో రేవుల పెట్రోల్ ఇ.నెం. 24-3-106 (54x51) W/F తో గల 300 చ॥గ॥ ప్లాట్ (150+150) గా కూడ 2 Bits అమ్మబడును. సంప్రదించండి 9849159933
AJW-3598

PLOT FOR SALE
★ కేవలం 4 లక్షలకు 10 Years గల శ్రీగంధం చెట్లతో 1 గుంట ప్లాట్. ఐచ్చన్నపేట, 1 Grm గోల్డ్ ఫ్రీ. సెల్ : 9848589720
AJW-177964

FLATS FOR SALE
★ వరంగల్ 1st బ్యాంక్ కాలనీ (కొత్తవాడ) లో "3 LUXURIOUS & LAVISH 3-BHK FLATS" అమ్మకానికి కలవు (1st, 2nd & 5th Floor మాత్రమే - ఒక్కోటి 2500 SFT AREA). ఫ్లాట్స్ డెలివరీ: APR 2024. Cell : 9393538001
AJW-5848

LAND FOR SALE
★ At Waddepalli Rd. Opp. Brundavan Apartment beside Park, approx 800 Sq. Yrds. Open Plot is for Long Lease Suitable for 2 & 4 Wheeler Show Rooms or any Business Gowdons. Cont : 9849234043
AJW-3603

FARM LANDS అమ్మకం
★ నేషనల్ హైవేకు 25 కి.మీ. దూరంలో చిలుకూరు టెంపుల్‌కు దగ్గరలో తారు రోడ్డుకు 5 నుండి 10 గుంటల Farm Lands అమ్మకం. సంప్రదించండి 8142093600
AJW-27490

విల్లా అమ్మబడును
★ విల్లా హన్మకొండ, హంటర్ రోడ్ శ్రీరామ హిల్స్‌లోని గేటెడ్ కమ్యూనిటీలో 150 చ॥గజాలలో నిర్మించిన 2767 Sft. @ 6,000/- per Sft. N/F తో కలిగిన విల్లా అమ్మబడును. Ready to Occupy. అదాలత్ నుండి 5 నిమిషంలో Drive చేయవచ్చు. Cont : 8121577958
AJW-3597

HOUSE FOR SALE
★ ములుగు రోడ్ కాకతీయ కెనాల్ కన్నె ములుగుపతి మెపెలీ దగ్గరలో G+1 తో గల గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న Independent House అమ్మకానికి కలదు. సెల్ : 7660008666, 8309035091
AJW-27477

FLATS FOR SALE
★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్డు SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సంప్రదించండి 7660008666, 8309035091
AJW-27475

HOUSE FOR SALE
★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్రదించండి 7660008666, 8309035091
AJW-27476

అమ్మబడును / కొనబడును
★ మీరు ప్లాట్లు / అపార్ట్‌మెంట్లు / ఇండ్లు అమ్మాలనుకుంటున్నారా / ఎక్కడైనా కొనాలనుకుంటున్నారా ఈ నెంబర్‌కు సంప్రదించండి : రామారావు, 9866722861, వరంగల్.
AJW-177623

LAND FOR SALE
★ మామునూర్‌లో కుడా లేఅవుట్ రెండు దిక్కుల్లో చౌరస్తా నుండి మరియు జ్యోతిభాపూలే ఆశ్రమ పాఠశాల పక్కనుండి 800 మీటర్ల దూరంలో పెన్షన్‌పుర దాంబర్ రోడ్డు పై సైట్ ఫేసింగ్ 263, 228 అమ్మకానికై కలదు. సం.ప్ర. 9032111600
AJW-159756

HOUSE FOR SALE
★ హన్మకొండ, NGO's Colony లో గల 160 చ॥గ॥ల 2 BHK, G+1 ఇల్లు అమ్మబడును. సంప్రదించండి 8074106289, 9491941487
AJW-177986

LAND FOR SALE
★ వంగపహాడ్ గ్రామ శివారులో 1 ఎకరం 8 గుంటల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. పట్టా పాస్ పుస్తకంతో పాటు, బావి, దారి సౌకర్యాలు ఉన్నాయి. సం.ప్ర. 9948302608, 9346302051
AJW-159723

FLATS FOR SALE
★ New Flats 2BHK 930 Sft / 810 Sft. for Sale at 12 Cross near 2nd Lane Postal Colony, Opp : WGL Public School. Cell : 7780698038
AJW-177995

FLAT FOR SALE
★ HUNTER ROAD, WARANGAL 3BHK FLAT 1970 SFT. 2nd FLOOR, WITH WOOD WORK @YATHIRAJA NILAYAM GENUINE PERSONS CALL : 9490022014/16
AJH-002288

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

TO-LET
★ 3 BHK Near L.B. Nagar, Muncipal Park, 1st Floor, L.B. Nagar, Warangal. Cont : 9866042155
AJW-14203

RENTAL FOR SCHOOL BUILDING
★ Station Ghanpur (Mdl), Shivunipally (Vill) లోని Aditya Model School Building Rental కు ఇవ్వబడును. ఆసక్తిగలవారు స్కూల్‌లో సంప్రదించగలరు. Cell : 9391180737, 8374650070, 8555909524
AJW-5852

LEASE / RENT
★ Revenue Colony - II (Postal Cly.) లో 300 చ॥గ॥ తో 8 రూములు గల ఇల్లు కిరాయికి ఇవ్వబడును. Suitable for Pvt. Office, School or Hostel. Cont : 9704643424, 9440200141
AJW-3603

TO-LET
★ REC పెట్రోల్ పంప్ (తారాగార్డెన్ ఎదురుగా) మెయిన్ రోడ్‌లో 1780 చ॥అ॥ విస్తీర్ణంలో గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్ మరియు 3000 చ॥అ॥ విస్తీర్ణంలో గల వర్క్‌షాప్ పూర్తి కవరేజ్ షెడ్‌తో టూవీలర్స్, ఫోర్‌వీలర్స్ షోరూంలకు, వ్యాపార సంస్థలకు కిరాయికి ఇవ్వబడును. సం.ప్ర. 9704445770, 8897678810
AJW-159726

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-177938

మినరల్ వాటర్ మిషన్స్ (R.O.)
★ హాస్టల్‌లకు, పరిశ్రమలకు, గ్రామాలకు, కూల్ మిషన్స్, వాటర్ ప్లాంట్ మిషన్స్ (R.O) లభించును. కెమికల్స్, ఫిల్టర్, etc., సంప్రదించండి K.K.ఆక్వా. సెల్ : 7306888555, 8121026555
AJW-1177979

లోన్స్ ఇప్పించబడును.
★ వ్యాపార ఋణాలు (MSME) గృహ ఋణాలు, గృహ తనఖా ఋణాలు (NRI) (Commercial) నేషనల్ బ్యాంకుల ద్వారా మరియు ప్రైవేట్ బ్యాంకుల ద్వారా అన్ని రకాల లోన్స్ ఇప్పించబడును. సెల్ : 73823 33365, 97043 40702
AJK-185638

అంజనా వాటర్ ప్రూఫింగ్
★ మీ బిల్డింగ్‌లోని బాత్‌రూమ్స్ మరియు స్లాబ్ సైడ్ గోడ, రూఫ్, ఓపెన్ టెర్రస్ వర్షాకాలపు లీకేజీలను అత్యాధునిక కెమికల్స్, ఇంజక్షన్ గ్రౌట్ టెక్నాలజీ ద్వారా 100% గ్యారంటీతో చేయబడును. సెల్ : 9059135404
AJW-159724

CHANGE OF NAME
★ I, LAKAVATH POORMA D/O LAKAVATH RAMULU (OLD NAME), H.NO. 24-4-39/A, DARGA KAZIPET, KAZIPET (M), HANUMAKONDA, CITY & DIST - 506003, (T.S), HAVE CHANGED MY NAME JATATH PURNA W/O. J. NAGARAJU (NEW NAME)
AJK-185703

CHANGE OF NAME
★ I, MEERZA SANA SUREKHA (Old Name), H.No. 4-34, Ankushapur, Kataram, Jayashankar Bhupalapully, T.S., have Changed my Name from MEERZA SANA SUREKHA to SANA SUREKHA MOHMED (New Name), W/o. SHAHEELMOHMED in all my Records.
AJW-159725

CHANGE OF NAME
★ I, RAFEENABANU MOHAMMED (Old Name), H.No. 1-2-264/1, Rahemath Nagar, Kazipet, Hanumakonda, T.S., have Changed my Name from RAFEENABANU MOHAMMED to RAFEENA BANU (New Name), W/o. SIRAJUDDIN MOHAMMED in all my Records.
AJW-159725

CHANGE OF NAME
★ I, VIPLAV KUMAR REDDY PINNAU REDDY (Old Name), H.No 2-4-829, Venkatramnagar Colony, Hanumakonda, T.S., have Changed my Name from VIPLAV KUMAR REDDY PINNAU REDDY to VIPLAV KUMAR REDDY PINNAPU REDDY (New Name), S/o. NARSIMHA REDDY in all my Records.
AJW-159725

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే.
అదనపు లైనుకు రూ. 45/-
గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

‘కక్షిదారులు కేసులను పరిష్కరించుకోవాలి’

మహబూబాబాద్ రూరల్, మార్చి 16 : కక్షిదారులు కేసులను పరిష్కరించుకొని, ప్రశాంత జీవితం గడపాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖరప్రసాద్ సూచించారు. మానుకోట జిల్లా కోర్టు ఆవరణలో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి రాజీమార్గమే సరైందన్నారు. వివిధ కేసుల్లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. లోక్ అదాలత్‌లో క్రిమినల్, సివిల్, భూతగాదా, మోటర్‌వాహన ప్రమాదం, కుటుంబ తగాదా కేసులు, బ్యాంక్ చెక్‌బౌన్స్ కేసులు, విద్యుత్‌శాఖ, చిట్‌ఫండ్స్, ఎక్సైజ్, ఇన్సూరెన్స్, దొంగతనాలు, ట్రాఫిక్ ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల కక్షిదారుల అంగీకారంతో పరిష్కరించనున్నట్లు చెప్పారు. 6 మోటార్ వెహికిల్ ప్రమాద కేసులు, 2 సివిల్ కేసులకు గాను రూ.42,25,000, క్రిమినల్-61, పిట్ కేసులు-1075, సివిల్-12, చెక్‌బౌన్స్-2 కేసులకు గాను రూ. 70680, క్రిమినల్-71, పిట్‌కేసులు-1484, ఎక్సైజ్-161, సైబర్ క్రైం-4, గృహహింస-2, మనోవర్తి-2 కేసులకు రూ. 11,20,300, తొర్రూరు కోర్టులో క్రిమినల్ కేసులు-62, ఎక్సైజ్-48, పిట్ కేసులు-329, సివిల్ కేసులు-2, గృహహింస-1, మనోవర్తి-1 కేసులకు గాను రూ.2,84,820, ప్రీలిటికేషన్ కేసులు-26, బీఎస్ఎన్ఎల్ బిల్లుల పెండింగ్ కేసులు-19 కేసులకు గాను రూ. 33,619, ట్రాఫిక్ చలాన్ 58369 కేసులకు గాను రూ. 65,40,595 మొత్తం కేసులు 61,692 కేసులకు గాను మొత్తం రూ. 1,22,75014 జరిమానా విధించినట్లు చెప్పారు. ఈ లోక్ అదాలత్‌లో సీనియర్ న్యాయమూర్తి సురేష్, అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి తిరుపతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి మౌనిక, పీపీ వెంకటేశ్వర్లు, జీపీ వెంకటయ్య, ఏజీపీ ఆనంద్‌గుప్తా, న్యాయవాదులు మేక సురేష్‌రెడ్డి, తుంపిళ్ల శ్రీనివాస్, డేగల సత్యనారాయణ, మామిడాల సత్యనారాయణ పాల్గొన్నారు.



తొర్రూరు కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కేసులను పరిష్కరిస్తున్న సరిత



మహబూబాబాద్ అదాలత్‌లో మాట్లాడుతున్న కోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రశేఖరప్రసాద్

కేసుల సత్వర పరిష్కారానికే లోక్ అదాలత్

తొర్రూరు : క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలతో వివిధ కేసుల్లో పడే శిక్షల సత్వర సమస్యల పరిష్కారానికి లోక్ అదాలత్‌లను నిర్వహిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత సూచించారు. తొర్రూరులోని కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో నిర్వహించిన కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోక్ అదాలత్‌లు ప్రజా న్యాయపీఠాలని తెలిపారు. కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్‌లు గొప్ప వేదికలని తెలిపారు. ప్రతి ఒక్కరూ లోక్ అదాలత్‌లో తమ కేసులను పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ లోక్ అదాలత్‌లో మొత్తం 444 కేసులు పరిష్కరించామన్నారు. వాటిల్లో క్రిమినల్ రాజీకేసులు 24, జరిమానా విధించిన కేసులు 38, కుటుంబ తగాదాల కేసులు 2, క్రిమినల్ ఎక్సైజ్ కేసులు 48, క్రిమినల్ పెట్టి కేసులు 330, సివిల్ కేసులు 2 పరిష్కరించి మొత్తం రూ.4,87,987 జరిమానా విధించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు పిపి సీహెచ్. వెంకటేశ్వర్లు, ఏజీపీ ప్రవీణ్ రాజు, బెంచ్ మెంబర్ సైదులు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎం.అశోక్, అసిస్టెంట్ ప్రాసిక్యూటర్ గణేష్ ఆనంద్, సీఐ సంజీవ్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు పరిధిలోని వివిధ స్టేషన్‌ల ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

26న మానుకోట మునిసిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక

మహబూబాబాద్ టౌన్, మార్చి 16 : మహబూబాబాద్‌లో ఈ నెల 26న మునిసిపల్ నూతన వైస్ చైర్మన్‌ను ఎన్నిక జరగనుందని, అందుకు పాలకమండలి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి. పార్థసారథి ఉత్తర్వులు శనివారం జారీ చేశారు. స్థానిక మునిసిపల్ వైస్‌చైర్మన్ ఫరీద్‌పై అవిశ్వాసం పెడుతూ 29 మంది కౌన్సిలర్లు సంతకాలు పెట్టిన ప్రతిని కలెక్టర్‌కు అందించారు. ఈనెల 4న మునిసిపల్ కార్యాలయంలో అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయగా 30 మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేయడంతో అవిశ్వాసం నెగ్గినట్లు అధికారులు ప్రకటించారు. నూతన వైస్ చైర్మన్‌ను ఎన్నుకునేందుకు ఈనెల 26వ తేదీన ఉదయం 11 గంటలకు మునిసిపల్ పాలకమండలి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సి.పార్థసారథి ఉత్తర్వులు జారీ చేశారు.

యూపీఎస్‌సీ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి16 : తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీసర్కిల్, మైనార్టీ సంక్షేమశాఖ యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ)-సీసాట్ 2025 ఉచిత కోచింగ్ కోసం నిర్వహించే పరీక్షకు ఏప్రిల్ 12 వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ అధికారి కె.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్‌లో నిర్వహించే ప్రవేశ పరీక్ష కోసం మహబూబాబాద్ జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు http:// tmreis.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం మహిళా అభ్యర్థులకు 33.33 శాతం, అన్ని రిజర్వు కేటగిరీలలో దివ్యాంగులకు 5 శాతం సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జిల్లా కేం ద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏప్రిల్ 28న ఉద యం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు స్ర్కీనింగ్ టెస్ట్ నిర్వహించబడుతుందన్నారు. జిల్లాకు చెం దిన అర్హులైన, ఆసక్తిగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు ఫోన్ నెంబర్ : 9182540680ను సంప్రదించాలన్నారు.

‘గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేయించాలి’

మహబూబాబాద్ అగ్రికల్చర్, మార్చి16 : పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి జె.సుధాకర్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పశువులకు గాలికుంటు టీకాలు ఉచితంగా ఇవ్వబడుతుందని, ఈ కార్యక్రమం శుక్రవారం నుంచి జిల్లాలో ప్రారంభమైనట్లు తెలిపారు. జిల్లాలో 1.90 లక్షల పశువులు ఉన్నాయని, తమతమ గ్రామాల్లోని పశువైద్యుడిని సంప్రదించాలని టీకాలు వేయించుకోవాలని కోరారు.

‘సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె తప్పదు’

నెహ్రూసెంటర్, మార్చి16 : నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే సమ్మెలోకి వెళ్తామని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రుక్మోద్దీన్ శనివారం తెలిపారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉద్యోగుల వేతనాలు తక్షణమే చెల్లించాలని, 3నెలల పీఆర్సీని, ఏరియర్స్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. తక్షణమే ఎన్‌హెచ్‌ఎం ఎంప్లాయిస్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈనెల 21లోపు సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యోగులందరూ సమ్మెబాట పడుతామన్నారు.

విద్యుత్ సబ్‌డివిజన్ సమీక్షా సమావేశం

కేసముద్రం, మార్చి 16 : కేసముద్రంలో శనివారం డీఈ విజయ్ ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌డివిజన్ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. అర్హులైన అందరికి గృహజ్యోతి పథకం అమలయ్యే విధంగా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏడీఈ శ్రీనివాస్, కేసముద్రం, ఇనుగుర్తి ఏఈలు రాజు, శశిధర్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్ పంపిణీ

కొత్తగూడ, మార్చి 16 : పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్క ఆదేశాల మేరకు రూ.2 లక్షల 60వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్‌ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వజ్జ సారయ్య శనివారం కొత్తగూడలో బాధితులకు అందజేశారు. ఈసందర్భంగా సారయ్య మాట్లాడుతూ ప్రతీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోవిందాపూర్ సర్పంచ్ ఇర్ప రాజేశ్వర్, నాయకులు సోలం వెంకన్న, తోలెం అనంతరావు, లక్ష్మీనర్సు, రాంబాబు పాల్గొన్నారు.

గుండెపోటుతో జీపీ కార్యదర్శి మృతి



రాకేష్ (ఫైల్)

నెల్లికుదురు, మార్చి 16 : ఎర్రబెల్లి గూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి బుర్లగడ్డ రాకేష్ (25) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. గ్రామస్థుల కథనం ప్రకారం. గార్లకు చెందిన రాకేష్ తొర్రూరులో నివాసం ఉంటూ ఎర్రబెల్లిగూడెంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి గుండెపోటురావడంతో హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. రాకేష్ మృతిపట్ల వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నివాళులు అర్పించారు.

జిల్లాలో డీఎంఅండ్‌హెచ్‌వో విస్తృత తనిఖీలు



జిల్లా అస్పత్రిలో ఎర్లీ ఇంటర్వెన్షన్‌ను తనిఖీ చేస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో కళావతి బాయి

నెహ్రూసెంటర్, మార్చి 16 : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి (డీఎంఅండ్‌హెచ్‌వో) బి.కళావతిబాయి శనివారం జిల్లా కేంద్రంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్, డిస్ర్టిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్, డీఈఐసీ, జిల్లా కేంద్రంలోని డ్రగ్‌స్టోర్‌లలో తనిఖీ చేపట్టారు. వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చే వ్యాక్సిన్ స్టోర్‌ను పరిశీలించారు. బెన్‌ఫిషర్‌కి ఇచ్చేటప్పటికి వ్యాక్సిన్ కోల్డ్‌చైన్ సిస్టం మెయింటెన్ అయ్యే విధంగా చూడాలని సూచించారు. డీఈఐసీకి వచ్చే పెషెంట్‌లను జాగ్రత్తగా చూడాలని, వారికి తగిన విధంగా వైద్య సేవలందించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి వచ్చే శాంపిల్స్‌ను టీహబ్‌లో త్వరగా పరీక్షించి ఫలితాలు అందించాలన్నారు. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వోఅంబరీష, ఇన్‌చార్జ్ డీపీహెచ్ఎన్‌వో మంగమ్మ, ఎన్‌హెచ్‌ఎం డీపీవో రుక్మోద్దీన్, ఫార్మాసిస్టు రామారావు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాపాలన

● ఎమ్మెల్యే మురళీనాయక్



అంబేద్కర్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మురళీనాయక్

కేసముద్రం, మార్చి 16 : అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. అమీనాపురంలో రూ.10 లక్షలతో అంబేద్కర్ భవన నిర్మాణానికి, కల్వల మోడల్ స్కూల్‌లో రూ. 10 లక్షలతో వంటగది, భోజనశాల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అంతకుముందు తాళ్లపూసపల్లి వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని అన్నారు. పీసీసీ సభ్యుడు దస్రునాయక్, డీసీసీ ఉపాధ్యాక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, గంటాసంజీవరెడ్డి, బండారు దయాకర్, అల్లం నాగేశ్వరరావు, బట్టు శ్రీను, తరాల వీరేష్, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు పోలెపాక నాగరాజు, రవి పాల్గొన్నారు.

నేడు కరెంట్ సరఫరాలో అంతరాయం

మహబూబాబాద్ రూరల్, మార్చి16 : జిల్లా కేంద్ర కొత్తబజారులోని పలుకాలనీల్లో ఈనెల 17న ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టౌన్-2 ఏఈ నవ్యశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన కలెక్టర్ కార్యాలయం, కోర్టు సెంటర్, మూడుకొట్ల సెంటర్, బీసీ కాలనీ, తాళ్లపూసపల్లి రోడ్డు, పత్తిపాక సబ్ స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

● జిల్లా కేంద్రం పాతబజారులో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టౌన్-1 ఏఈ సంగీత తెలిపారు. చేపలమార్కెట్, వెంకట్రామ థియేటర్, పోస్ట్ ఆఫీస్, హనుమంతునిగడ్డ, మార్కండేయ దేవాలయం, బెస్తబజారులో పాత విద్యుత్ లైన్ల స్థానంలో కొత్తవాటిని అమర్చడం వలన విద్యుత్‌సరఫరా నిలిపి వేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు వినియోగదారులకు కలుగుతున్న అంతరాయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

● తొర్రూరు : పట్టణంలో 11కేవీ లైన్ మెయింటెనెన్స్ కారణంగా విద్యుత్ సరఫరాకు ఆదివారం అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వంశీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం పట్టణంలో ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు టీచర్స్ కాలనీ, సర్వినగర్, సాయినగర్, రాజీవ్ నగర్, రిక్షాకాలనీ, నాగేశ్వర కాలనీ, పోలీస్‌స్టేషన్ ఏరియా, రెడ్డి కాలనీ, అన్నారం రోడ్డు, తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, విద్యుత్ వినియోగదారులు, వ్యాపారులు సహకరించాలని కోరారు.

ఎస్సెస్సీ పరీక్షలకు సర్వం సిద్ధం

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, మార్చి 16 : పదో తరగతి వార్షిక పరీక్షలకు జిల్లా విద్యాశాఖ సర్వం సిద్ధమైంది. జిల్లాలో సోమవారం నుంచి ప్రారంభమయ్యే ఎగ్జామ్స్‌కు అన్నిఏర్పాట్లు చేసింది. ఈనెల 18వ తేదీన ప్రారంభమై 30వ తేదీ నాటికిముగియనున్నాయి. కాగా, ఏప్రిల్ 2 వరకు ఓపెన్ టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. 2023-24 విద్యాసంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలలు 204 ఉండగా, వాటిల్లో 8191 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. బాలురు 4,239, బాలికలు 3,952 హాజరుకానుండగా, మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా 49 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. రోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి.

ఆరు సబ్జెక్టుల, ఏడు పరీక్షలు..

పదో తరగతి విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం,సామాన్యశాస్త్రం, సాంఘీక శాస్త్రం మొత్తం ఆరు సబ్జెక్టులు ఉన్నాయి. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, సాంఘీక శాస్త్రం, గణితం సబ్జెక్టులకు 80 మార్కులకు ఒకే పేపరుతో ఆ సబ్జెక్టులకు పరీక్ష ఉంటుంది. కాగా, సామాన్య శాస్త్రం సబ్జెక్టుకు మాత్రం ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ ప్రతీ పేపరుకు 40 మార్కులు చొప్పున 80 మార్కులకు రెండుపేపర్లతో పరీక్ష నిర్వహించనున్నారు. వీటిని ఉదయం 9.30 గంటల నుంచి ఉదయం 11 గంటల వరకు పరీక్ష నిర్వహించనుది.

చివరి అరగంటలో పార్ట్-బీ (ఆబ్జెక్టివ్)..

వార్షిక పరీక్షలకు కేటాయించిన సమయంలో చివరి అరగంట పార్ట్-బీ (ఆబ్జెక్టివ్)కి కేటాయించనున్నారు. పరీక్ష సమయం అన్ని పేపర్లకు 3 గంటలు ఉంటుంది. కాగా భౌతికశాస్త్రం, జీవశాస్త్రానికి కూడా గంటన్నర సమయం ఉంటుంది. కానీ పరీక్షలు మాత్రం వేర్వేరు రోజుల్లో నిర్వహిస్తారు. సైన్స్‌లోని రెండు పేపర్లలో ఒక్కో పరీక్షకు ఉదయం 9:30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనుండగా ఉదయం 10:45 గంటలకు పార్ట్-బీ ఇవ్వనున్నారు. మిగిలిన పేపర్లకు చివరి అరగంట అంటే మధ్యాహ్నం 12 గంటలకు ఆబ్జెక్టివ్ పేపర్‌కు కేటాయించనున్నారు.ఇదిలా ఉండగా సైన్స్ మినహా అన్ని పేపర్లకు 80 మార్కుల పరీక్ష నిర్వహిస్తారు. 20 మార్కులకు ఇంటర్నల్ ఉంటాయి. భౌతికశాస్త్రం, జీవశాస్త్రం పేపర్లకు 40 మార్కులు చొప్పున మొత్తం 80 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తారు.

కొంత వెసులుబాటు..

ఎస్సెస్సీ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు నిర్ణీత సమయం ఉదయం 9.30 గంటలకు పరీక్ష కేంద్రానికి అనుమతించి, ఆ తర్వాత నిమిషం ఆలస్యమైన వారిని సెంటర్ల నుంచి అధికారులు వెనక్కి పంపించేవారు. కానీ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరీక్ష నిర్ణీత సమయానికంటే 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా అనుమతించాలని విద్యాశాఖ అధికారులు పరీక్ష కేంద్రాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.

సెంటర్‌లో సెల్‌ఫోన్ అనుమతిలేదు..

పరీక్ష కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న ఏ ఒక్క అధికారికి సెల్‌ఫోన్ అనుమతిలేదని, అలా ఎవరైనా ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి తీసుకువెళ్లినా చట్టపరమైన చర్యలు తీసుకోనున్నారు. పరీ క్ష కేంద్రాలను తనిఖీ చేయడానికి వచ్చిన ఏస్థాయి అధికారైనా సరే సెల్‌ఫోన్ బయటఉంచి వెళ్లాలని ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష రాసేందుకు వెళ్లే విద్యార్థులు సైతం బంగారు ఆభరణాలు, ఎలక్ర్టానిక్స్ పరికరాలు, గడియారాలు తీసుకురావద్దని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం

రామారావు, జిల్లా విద్యాశాఖాధికారి



జిల్లా వ్యాప్తంగా 8191 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరు కానుండగా 49 సెం టర్లను కేటాయించి విద్యార్థులు ఎలాంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. కలెక్టర్ అద్వైత్‌కు మార్‌సింగ్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల్లో తాగునీరు, నిరంతరం విద్యుత్ సరఫరా, ప్రతీ సెంటర్ వద్ద ఇద్దరు వైద్యసిబ్బంది, పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయానికంటే అరగంట ముందుగానే చేరుకోవాలి.

బస్‌పాస్‌తో పాటు హాల్ టికెట్ చూపించాలి..

శివప్రసాద్ ఆర్టీసీ డిపో మేనేజరు, మానుకోట



పదోతరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకునేందుకు బస్‌పాస్‌తో పాటు హాల్‌టికెట్‌ను కూడా కండక్టరుకు చూపించి బస్సులో ప్రయాణించవచ్చు. పాస్ లేకుండా బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం లేదు. విద్యార్థినులు అయితే మహాలక్ష్మీ పథకంలో భాగంగా ఆధార్ కార్డు చూపించి ప్రయాణించవచ్చు.

ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేయాలి

మహబూబాబాద్ టౌన్, మార్చి 16 : ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రజలు అందించిన ప్రజాపాలన దరఖాస్తులన్నింటిని తక్షణమే ఆన్‌లైన్ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. మహబూబాబాద్ మునిసిపల్ కార్యాలయం ఎదుట సీపీఎం ఎదుట శనివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తులుపెట్టుకుని మూడునెలలు గడుస్తున్నప్పటికి ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీలు అమలు కాకపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ రవీందర్‌కు వినతిపత్రాన్ని అందించారు. అల్లిశ్రీనివాస్‌రెడ్డి, రావుల రాజు, కుమ్మరికుంట్ల నాగన్న, తోట శ్రీనివాస్, రాజేష్, కుమార్, ఐలయ్య, భద్రాజీ పాల్గొన్నారు.

ఎంపీ స్థానాన్నికైవసం చేసుకుంటాం

● తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు మైపతి అరుణ్‌కుమార్



మాట్లాడుతున్న మైపతి అరుణ్‌కుమార్

కొత్తగూడ, మార్చి16 : మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మూడుప్రధాన రాజకీయ పార్టీలు లంబాడీలకు సీట్లు కేటాయించి ఆదివాసీలను తీవ్రంగా అవ మానపరచారని, ఆత్మగౌరవ పోరాటంగా తీసుకుని ఎంపీ స్థానంలో అత్యధిక మెజారిటీతో గెలుస్తానని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు, మానుకోటఎంపీ అభ్యర్థి మైపతి అరుణ్‌కుమార్ తెలిపారు. కొత్తగూడలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లంబాడీలు ఎస్టీలుకాదని, ఆర్టికల్ 344 రాజ్యాంగ సవరణ లేకుండా ఎస్టీ జాబితాలో చేర్చారని ఆరోపించారు. కానీ, రాజకీయ పార్టీలకు సామాజిక కోణం లేకుండా ఎస్టీ స్థానాల్లో లంబాడీలకు సీట్లు కేటాయిస్తున్నారని విమర్శించారు. తుడుం దెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఏ.రవి పాల్గొన్నారు.

‘సుధాకర్‌రావు సేవలు మరవలేనివి’



మాట్లాడుతున్న హనుమాండ్ల ఝాన్సీరెడ్డి

పెద్దవంగర, మార్చి 16 : పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే నెమురుగొమ్ముల సుధాకర్ రావు (74) నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు అందించిన సేవలు మరవలేనివనికాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శనివారం వడ్డెకొత్తపల్లిలో ఇటీవల గుండెపోటుతో మరణించిన సుధాకర్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, రంగు మురళిగౌడ్, ముత్తినేని శ్రీనివాస్, బానోతు వెంకన్న, దేవస్థాన డైరెక్టర్ తస్నీరు వేణు, దాసరి శ్రీనివాస్, సీతారామ్‌నాయక్, సతీష్, శ్రీనివాస్, చంద్రశేఖర్, యాకన్న సైదులు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

కురవి వీరభద్రుడికి పవళింపుసేవ

కురవి, మార్చి 16 : శ్రీభద్రకాళి సమేత వీరభద్రుని కల్యాణ మహోత్సవాల్లో భాగంగా 10వ రోజు శనివారం రాత్రి స్వామివారి పవళింపు సేవా కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. భద్రకాళి, వీరభద్రుడికి వస్త్రాల సమర్పణ, బ్రహ్మముడి, ఫలదానం, వంటి పదహారు విధాల పూజా కార్యక్రమాలతో స్వామివారి పవళింపు సేవ కొనసాగింది. ఈ పూజాకార్యక్రమాన్ని ఆలయఅర్చకులు బాలకృష్ణశర్మ, శ్రీకాంత్‌శర్మ, రెడ్యాల శ్రీనివాస్, అనిల్, విజయ్, పుణ్యమూర్తిల పర్యవేక్షణలో నిర్వహించారు. మహిళా భక్తులు ఈ పూజా కార్యక్రమానికి పెద్దసంఖ్యలో హాజరుకాగా, ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం ప్రతీ ఒక్కరికీ పసుపు, కుంకుమలు, జాకీటుముక్కలు బహుమానంగా అందించారు. ఈవో సత్యనారాయణ, బాలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

మహబూబాబాద్ టౌన్, మార్చి 16 : లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో తీసుకోవాల్సిన ఎన్నికల విధులు, చర్యలపై హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డీజీపీ రవిగుప్తాతో కలిసి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో శనివారం సమావేశం నిర్వహించి విధులపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూలోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ నివేది స్తూ జిల్లాలో ఎన్నికల ప్రవర్తన, నియమావళి ప్రకారం. నిబంధనల మేరకు అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమయ్యారని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పా రు. ఈ వీసీలో ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్‌కేకన్, అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పో, ఎండేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, ఎలక్షన్ సూపరిండెంట్ పవన్ పాల్గొన్నారు.



వీసీలో పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్

అప్రమత్తంగా వ్యవహరించాలి : ఎస్పీ

డోర్నకల్ : శాంతిభద్రతల విషయంలో అవసరమయితే పోలీసులు కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ అధికారులకు సూచించారు. శనివారం డోర్నకల్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ మొత్తం కాలినడకన పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ్నుంచి జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద ఏర్పాటు చేయనున్న ఎన్నికల చెక్‌పోస్టు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మండలంలోని సమస్యాత్మక గ్రామమైన ఉయ్యాలవాడను సందర్శించారు. ఆ గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే ప్రాథమికోన్నత పాఠశాలను పరిశీలించి ఎన్నికల సమయంలో అక్కడ చేపట్టాల్సిన భద్రత చర్యలపై డోర్నకల్ సీఐ ఉపేందర్‌రావుకు తగు సూచనలు చేశారు.

‘పోషక ఆహారంతోనే ఆరోగ్యం’

తొర్రూరు రూరల్, మార్చి 16 : తల్లిగర్భంలో బిడ్డ ఉన్నప్పట్టి నుంచి పెరిగి పెద్దయ్యేంత వరకు పోషక ఆహారం అందించడంతో ఆరోగ్యవంతమైన జీవనం పొందవచ్చని ఐసీడీఎస్ సీడీపీవో హైమావతి అన్నారు. శనివారం అమ్మాపురంలో నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ‘బేటీ బచావో బేటీ పడావో’పై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. అనంతరం సమూహిక అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సాధికారత కేంద్రం జెండరల్ స్పెషలిస్ట్ అరుణ్, అంగన్‌వాడీ కార్యకర్తలు కవిత, పద్మ, అలివేలు, సరోజిని, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

రైతుబంధు విడుదల చేయాలి : సీపీఐ

మరిపెడ, మార్చి 16 : రైతులు రబీపంట సీజన్ కోసం అప్పులు తెచ్చి పంటలకు పెట్టుబడులు పెట్టగా ఓవైపు సాగునీరు అందక అనేక ఇక్కట్లకు గురివుతున్నారని, వెంటనే ప్రభుత్వం రైతులకు రైతుబంధు నిధులను విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ మరిపెడ మండల కమిటి సమావేశం కార్యదర్శి మారగాని బాలకృష్ణ అధ్యక్షతన జరుగగా, ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి అబ్దుల్ రషీద్, భానోత్ లింగయ్య, లూనావత్ వెంకన్న పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

బయ్యారం, మార్చి 16 : పలు అభివృద్ధి పనులకు శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపనలు చేశారు. రూ.కోటి ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో చేపట్టే అంతర్గత సీసీ రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.20 లక్షలతో చేపట్టే బయ్యారం పెద్దచెరువు కాలువ పూడికత పనులు, స్కిల్‌వాల్, గ్రైడింగ్ కాంక్రీట్ పనులకు శంకుస్థాపన చేశారు. తదనంతరం నామాలపాడు, గౌరారం, నారాయణపురం, కంబాలపల్లిలో రూ.2కోట్లతో చేపట్టే చెక్‌డ్యామ్‌నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. తహసీల్దార్ సాదియా సుల్తాన, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసచార్యులు, డీఈ క్రిష్ణ, ఏఈ శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంబాల ముసలయ్య, నాయకులు పాల్గొన్నారు.

వందరోజుల పాలనపై కాంగ్రెస్ సంబరాలు



కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకుంటున్న పార్టీ శ్రేణులు

గార్ల మార్చి16 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వందరోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకొని, సంబరాలను జరుపుకున్నారు. ఎంపీపీ బట్టు నాగరాజు, మాజీ ఎంపీపీ మాలోత్ వెంకట్ లాల్, తాళ్లపల్లి కిష్టాగౌడ్, గుండా వెంకట్ రెడ్డి, మీరా పఠాన్, బయ్యా సురేష్, షంషాద్ బేగం,మోహిన్, నర్సింహారావు పాల్గొన్నారు.

దేశమంతా మోదీ వైపే : బీజేపీ

మరిపెడ, మార్చి16 : దేశమంతా మళ్లీ ప్రధానిగా నరేంద్రమోదీనే కోరుకుంటున్నారని బీజేపీ మానుకోట ఎంపీ అభ్యర్థి సీతారాంనాయక్ అన్నారు. శనివారం మరిపెడలోని వినూత స్కూల్‌లో ఆపార్టీ డోర్నకల్ నియోజకవర్గ ముఖ్యకార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు వైవీ రావు అధ్యక్షతన జరుగగా సీతారాంనాయక్ పాల్గొని మా ట్లాడారు. వెంకట్‌నారాయణరెడ్డి, రాంబాబు, రాంచందర్‌రావు, శశివర్ధన్‌రెడ్డి, భూక్యా సంగీత, నరోత్తమ్‌రెడ్డి, ధర్మారపు వెంకన్న, కాంతమ్మ, పెంటయ్య పాల్గొన్నారు.

వీరభద్రస్వామి సన్నిధిలో..

కురవి : బీజేపీ అభ్యర్థి సీతారాంనాయక్ కురవి శ్రీవీరభద్రస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించడంతో వీరభద్రుడికి మొక్కులు తీర్చుకున్నారు. తొలుత మండలంలోని గుండ్రాతిమడుగు అభయాంజనేయస్వామి ఆలయంలో సైతం పూజలు జరిపారు. జిల్లా అధ్యక్షులడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు, పార్లమెంట్ ప్రభారి వెంకట్‌నారాయణరెడ్డి, వద్దిరాజు రాంచందర్‌రావు, కొంతం పెంటయ్య, శ్రీరామోజు నాగరాజు, గుగులోతు రాంబాబు, వెంకటేశ్వర్లు, సీహెచ్.వెంకన్న, బద్రిగౌడ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

నర్సింహులపేట, మార్చి 16 : కౌసల్యదేవిపల్లిలోని ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు బానోతు దస్రూనాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో కౌసల్యదేవిపల్లిలో ఎస్సీ కాలనీ కొత్త వెంకటయ్య ఇంటి నుంచి బత్తిని సోమయ్య ఇంటి వరకు రూ.5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. మండలంలోని బొజ్జన్నపేట, జయపురం, రామన్నగూడెం, ముంగిమగుగు, పెద్దనాగారం, వంతడుపల, పడమటిగూడెం, కొమ్ములవంచ గ్రామాల పరిధిలో సుమారు రూ.1.50 కోట్ల సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలోనే సంక్షేమం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌసల్యదేవిపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు చల్ల మధు, యూత్ అధ్యక్షుడు బానోతు వీరన్న, కొత్త మధు కుమ్మరి సత్యం, ప్రశాంత్, పార్టీ శ్రేణులు ఉన్నారు.

తాగునీటికి ఇబ్బందులు ఉండొద్దు

● ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

● మరిపెడ మునిసిపల్ బడ్జెట్ సమావేశం

మరిపెడ, మార్చి 16 : మునిసిపల్ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా మునిసిపల్ అధికారులు తగు కార్యాచరణతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. శనివారం మరిపెడ మునిసిపల్ బడ్జెట్ ఆమోద సమావేశం మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూరకుమారి అధ్యక్షతన జరుగగా ఆయన పాల్గొని మునిసిపల్ అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా పలువురు వార్డు కౌన్సిలర్లు ఆయా వార్డుల్లోని తాగునీటి ఇబ్బందులు, వీధి లైట్లు ఏర్పాటు చేయడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ తాగు నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. వీధిలైట్ల ఏర్పాట్లపై అలసత్వం వహిస్తున్న ఈఎస్ఎల్ కంపెనీ ప్రతినిధులను ప్రశ్నించారు. అనంతరం 2024-2025 బడ్జెట్‌ను ఆమోదించారు. ఈ సమావేశంలో కమిషనర్ వెంకటస్వామి, మునిసిపల్ ఇంజినీర్లు, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.